



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 8 డిసెంబర్ 2025 పేజీలు 8


# మెప్మాలో అవకతవకలు బట్టబయలు

- పీడీ డీఎంసీపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు
- నిధుల మిస్‌యూజ్, రికార్డుల లోపాలే కారణం
- డీఆర్డీఏ పీడీ సాంబశివరావుకు మెప్మా అదనపు బాధ్యతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,07):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మెప్మాలో భారీ అవకతవకలు వెలుగులోకి రావడంతో ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మిషన్ కో?ఆర్డినేటర్ అనిల్‌లపై కలెక్టర్ మను చౌదరి సస్పెన్షన్ వేటు వేశారు. అవినీతి, అలసత్వం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం వంటి అంశాలు సస్పెన్షన్‌కు కారణమయ్యాయని అధికారులు తెలిపారు. **జవహర్ నగర్ ఆడిట్‌లో బండారం బయటకు:** జిల్లాలో ఇటీవల జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన మహిళా సంఘాల ఆడిటింగ్‌లో అనేక లోపాలు బయటపడ్డాయి. సరైన లెడ్జర్ రికార్డులు నిర్వహించకపోవడం, డబ్బుల లావాదేవీలు రికార్డు లేకుండా జరగడం, నిధుల మిస్‌యూజ్‌కు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు కనిపించడం వంటి విషయాలను ఆడిటర్లు నివేదించారు. **మూడునెలల సస్పెన్షన్‌కు సిఫారసు:** ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్త విచారణ నిర్వహించి, మెప్మా పీడీ, డీఎంసీ ఇద్దరినీ మూడునెలల సస్పెన్షన్ చేయాలని కలెక్టర్‌కు సిఫారసు చేసినట్లు సమాచారం. నివేదిక అందిన వెంటనే కలెక్టర్ మను చౌదరి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. **మెప్మాకు కొత్త ఇంచార్జ్:** పీడీ, డీఎంసీ సస్పెండ్ కావడంతో ఏర్పడిన పరిపాలనా లోటును పూరించేందుకు డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివరావుకు మెప్మా అదనపు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన శాఖ సిబ్బందితో

మిగతా 2లో

# పంచాయతీ పోరులో నోటాకు చోటు

## ఆ గుర్తుపై ప్రజల్లో చర్చ.. అభ్యర్థుల్లో ఆందోళన



**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 7):** గ్రామ పంచాయతీ ఎన్నికల పోరులో నోటా గుర్తును తొలి సారిగా ప్రవేశ పెడుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. అభ్యర్థులు నచ్చకపోతే నోటాకు ఓటు వేసే అవకాశం కల్పించింది. దీంతో ఆ గుర్తుపై ప్రజల్లో చర్చ, అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలకే పరిమితమైన నోటాను తొలిసారిగా పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టింది. సర్పంచ్, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి నచ్చకపోతే నోటాకు ఓటు వేసే అవకాశం ఓటర్లకు కల్పించింది. తొలిసారిగా అమలు చేస్తున్న దీనిపై గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. సాధారణ ఎన్నికలతో పోల్చితే స్థానిక పోరు గ్రామాల అభివృద్ధికి కీలకం. బరిలో నిలిచిన ప్రతీ అభ్యర్థికి ప్రతీ ఓటు కీలకమే. ఒకటి, రెండు ఓట్ల తేడాతో అభ్యర్థులు ఓటమిని చవి చూసిన సందర్భాలు అనేకం. అయితే ఈ సారి బ్యాలెట్ పేపర్‌లో ఎన్నికల కమిషన్ నోటాకు అవకాశం కల్పించడంతో అభ్యర్థుల్లో వణుకు మొదలైంది.

**నోటాపై గ్రామీణ ప్రజలకు అవగాహన అవసరం**

పంచాయతీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి సిద్ధంగా ఉంచారు. సామాగ్రిని మండల కేంద్రాలకు తరలించారు. బ్యాలెట్

మిగతా 2లో

# సమ్మిట్‌కు సర్వం సిద్ధం..!

- హాజరు కానున్న 44 దేశాలకు పైగా ప్రతినిధులు
- నేడు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- రేపు సాయంత్రం 6 గంటలకు ముగింపు




సమ్మిట్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7):** హైదరాబాద్ నగరంలో మరో భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కాబోతుంది. సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు ఫ్యూర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగబోతుంది. ఈ సదస్సులో దేశ విదేశాలకు చెందిన వందలాది మంది పెట్టుబడుదారులు, పారిశ్రామిక వేత్తలు, ఐటీ కంపెనీల సీఈవోలు, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల సీఎంలు హాజరు కాబోతున్నారు. ఇందుకు సంబంధించి భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కోసం సర్వం సిద్ధమైంది. ఈ సదస్సుకు 44 దేశాలకు పైగా ప్రతినిధులు

మిగతా 2లో






సూర్య
www.suryaa.com
సోమవారం
08 డిసెంబర్ 2025

# పంచాయతీ పోరులో నోటాకు చోటు

**మొదటిపేజీ తరువాయి...**

పత్రంపై నోటా గుర్తును సైతం ముద్రించడంతో దీనిపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. ఇటీవల సాధారణ ఎన్నికల్లో ఈవీఎంలలో నోటా గుర్తుపై ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ఎక్కువగా నిరక్షరాస్యులు ఉండే అవకాశం ఉండటంతో వారికి దీనిపై అవగాహన ఉండదు. ఈ కారణంగా నోటా గుర్తుపై అవగాహన తప్పనిసరి.

నోటాతో తారుమారు

నోటా గుర్తుతో ఓటర్లు ఇబ్బంది పడే అవకాశాలున్నాయి. అది ఒక అభ్యర్థి గుర్తుగానే భావించి, అవగాహన లేమితో కొందరు దానికి ఓటేసే అవకాశం లేకపోలేదు. ఒక వేళ అదే జరిగితే అది నోటా లెక్కలోకి వెళ్తుంది. ప్రస్తుతం ఎన్నికల్లో గ్రామాలను బట్టి 300 నుంచి 10వేల వరకు ఓటర్లు ఉన్న పంచాయతీలు ఉంటాయి. వేయి మంది ఓటర్లు గల పంచాయతీలు 60 శాతానికిపైగా ఉంటాయి. వార్డుల్లో 50 న ఉంచి 200కు పైగా ఓటర్లు ఉంటారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఫలితాలు ఒకటి, రెండంకెల ఓట్ల తేడాతో ఎన్నికయ్యే సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నోటా గురించి ఓటర్లకు అవగాహన కల్పించకపోతే ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం ఉంటుందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

# మెప్మాలో అవకతవకలు బట్టబయలు

**మొదటిపేజీ తరువాయి...**

సమావేశమై? పనుల్లో అలసత్వం, నిర్లక్ష్యం అసలు సహించబోమని, ప్రభుత్వ లక్ష్యాలు క్షేత్రస్థాయిలో వక్రీకరించకూడదని దిశానిర్దేశం చేశారు. మహిళా సంఘాలను బలపరచాలన్న ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వం మహిళా సంఘాలకు భారీగా రుణాలు మంజూరు చేస్తూ వాటిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అయితే, ఈ లక్ష్యాలు కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతి కారణంగా దెబ్బతింటున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జవహర్ నగర్‌లో వెలుగులోకి వచ్చిన లోపాలు దీనికి నిదర్శనంగా నిలిచాయి.

# రెండో విడత బరిలో.. 4,007 అభ్యర్థులు

**పూర్తయిన నామినేషన్ల ఉపసంహరణ**

**165 సర్పంచ్ స్థానాలకు 499 అభ్యర్థులు**

**1306 వార్డు స్థానాలకు 3508 అభ్యర్థులు**

**13 సర్పంచ్ స్థానాలు, 232 వార్డు స్థానాలు ఏకగ్రీవం**

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7) :** జిల్లాలో రెండో విడతలో పోలింగ్ జరగనున్న గ్రామ పంచాయతీకు సంబంధించి నామినేషన్‌ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. 264 మంది సర్పంచ్ అభ్యర్థులు, 451 మంది వార్డు సభ్యులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మొయినాబాద్ మండలం మినహా మిగతా ఆరు మండలాల్లో మొత్తం 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా 323 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. రెండో విడతలో చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లోని 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 165 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 499 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే 1540 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 232 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1306 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3508 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 14న ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు మధ్యాహ్నం నుంచి కౌటింగ్, తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలారు. తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

# సమ్మిట్‌కు సర్వం సిద్ధం..!






**మొదటిపేజీ తరువాయి...**

హాజరవుతున్నారు. 8వ తేది మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ సమ్మిట్‌ను ప్రారంభించనున్నారు. 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమ్మిట్ ముగియనుంది. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి పెంచాలనే లక్ష్యంతో ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. సుమారు వంద ఎకరాల్లో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 2 వేల మంది కూర్చునేలా ప్రారంభ వేదికను సిద్ధం చేశారు. ప్యానల్ చర్చల కోసం ఆరు సెషన్‌హాళ్లు ఏర్పాటు చేశారు. సీఎం, ప్రముఖుల కోసం ప్రత్యేకంగా హాల్ ఏర్పాటు చేశారు. వివిధ పథకాల ప్రదర్శనకు వీడియో టన్నెల్‌ను సిద్ధం చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల వివరాలను ఆడియో వీడియోపై ప్రదర్శించనున్నారు. చారిత్రాత్మక, ఆధునిక ప్రాధాన్యత భవనాల ఆకృతులను, నమూనాలను ప్రత్యేకంగా స్టాళ్లలో ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం 34 స్టాల్సను సిద్ధం చేశారు. తెలంగాణ రైసింజ్ సమ్మిట్‌లో పారిశ్రామిక పెట్టుబడుల ఒప్పందాలు, పలు రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకోనున్నాయి. ఈ ఒప్పందాలకు సంబంధించిన ప్రకటలన్నీ తెలంగాణ రైజింగ్ సమ్మిట్ సందర్భంగా వెలువడనున్నాయి. సమ్మిట్ కోసం దేశ విదేశాల నుంచి వీవీఐపీలు వస్తుండటంతో తెలంగాణ పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రాంగణం వద్ద సువిశాలమైన పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితి కోసం ముందస్తుగా వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్ సిబ్బందిని అవసరమైన యంత్రాలాలు, పరికరాలతో సిద్ధంగా ఉంచారు. సదస్సు జరిగే రెండు రోజుల పాటు విద్యుత్, ఇంటర్నెట్ అంతరాయాలు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

సమ్మిట్‌లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి టెక్నాలజీ గ్రూప్ ఈసీవో ఎరిక్ స్పైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మంజుదార్‌షా, తదితరులు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాల, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం వైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047డాక్యుమెంట్ లక్ష్యాలు వివరిస్తారు. నగర వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీతో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు చేశారు. లైటింగ్ ప్రొజెక్షన్, 3డి ప్రాజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్‌పోర్టు అప్రోచ్‌రోడ్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్స్‌తో ఈ విభిన్న ప్రదర్శనలుంటాయి. ఈ సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజికల్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనున్నారు.

అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్యు రూపాలైన కొమ్మకోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గు డోలు, పేరిని నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మరోవు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతి పెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్యబృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.




సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరికీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు తెలంగాణ ప్రసిద్ధ వంటలతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధం చేశారు. అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నారు. తెలంగాణ రైజింగ గ్లోబల్ సమ్మిట్‌లో పోచంపల్లి ఇక్కత్ శాలువా, చేర్యాల కళాకృతులు,హైదరాబాద్ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్‌లో పొందుపరుస్తున్నారు. అలాగే తెలంగాణమే ప్రత్యేకమైన వంటలైన ఇప్పు పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలలతో కూడిన మరో పత్ర్యేక బాస్కెట్‌లను అతిథులకు అందించనున్నారు.

**సమ్మిట్‌ను పరిశీలించిన మంత్రి పొన్నం**

తెలంగాణ రాష్ట్ర ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను, డిజిటల్ టెన్నల్, సెషన్‌హాల్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని తెలిపారు. మంత్రి వెంట ఆర్‌అండ్‌బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.







కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ లు ఆదివారం దర్శించుకున్నారు. స్వామి దర్శనంకై విచ్చేసిన అతిథులకు ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డిలు పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించారు. గర్భగుడిలోని ములవిరాట్ కి మంత్రి ప్రభాకర్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ లకు ఆలయ వేద పండితులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు... **కీసర,మేజర్ న్యూస్:**

# పదవి లేదు-పార్టీ లేదు కానీ ప్రజల కోసం నా పోరాటం ఆగదు!

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గర్జన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 07):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నాగారం, దమ్మాయి గూడ జిహెచ్ఎంసీ సర్కిళ్లలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదివారం నిర్వహించిన పర్యటనలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానికుల సమస్యలను వరుసగా విన్న కవిత, వారి వేదనలు, కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని స్పందించారు. ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "పదవి లేదు? పార్టీ లేదు? కానీ ప్రజల కోసం నా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. నాగారం, దమ్మాయి గూడ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను కవిత ప్రస్తావించారు. వేలాది మంది నివసిస్తున్నా రేషన్ షాప్ లేకపోవడం, ప్రాథమిక పాఠశాల లేమితో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గతంలో రేవంత్ రెడ్డి ఎంపీగా, మల్లారెడ్డి ఎంపీ, మంత్రిగా పనిచేసినప్పటికీ అభివృద్ధి ఏ మాత్రం ముందుకు సాగే పరిస్థితి లేకపోవడం పై ఆమె తీవ్రంగా విమర్శించారు. "డ్రైనేజీకి ఆమోదం వచ్చినా ఇప్పటికీ పనులు మొదలుకాలేదు? ఇది దురదృష్టకర పరిస్థితి" అని తెలిపారు. తాగునీటి కొరతపై ప్రజలు చేసిన ఫిర్యాదులను కవిత సీరియస్‌గా పరిగణించారు. పైప్‌లైన్ ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరా సక్రమం చేయాలని, పైప్‌లైన్ లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తక్షణం నీరు అందించాలని ఆమె ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బస్తీ దవాఖానా లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల భారాన్ని భరించలేక ఆర్థికంగా నష్టపోతున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. భవాని నగర్‌లో మాట్లాడిన కవిత, "దమ్మాయి గూడలో నా మేనమామ ఉండేవారు. అప్పటి పరిస్థితులే ఇప్పటికీ కనిపించడం బాధాకరం" అని భావోద్వేగంగా అన్నారు. "బీఆర్ఎస్ పదేళ్లు, కాంగ్రెస్ రెండేళ్లు? అయినా అభివృద్ధి శూన్యం" అని ఆమె విమర్శించారు. జాగృతి తరఫున 19 ఏళ్లుగా బతుకమ్మ, బోనాలు నిర్వహించినప్పటికీ ప్రజా సమస్యలపై గళం విప్పిన వెంటనే కేసీఆర్ పార్టీ నుండి తనను తప్పించాడని కవిత వ్యాఖ్యానించారు. "మహిళలకు ఓపిక ఎక్కువే? కోపం మరింత ఎక్కువే కానీ ప్రజల కోసం చేసిన పోరాటం ఒక్క క్షణం కూడా ఆగదు" అని గట్టిగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి హామీలపై కవిత విమర్శలు గుప్పించారు. "ఎంపీగా ఉన్నప్పుడు నాలాను అద్దంలా మెరిపిస్తానన్నాడు. కొబ్బరికాయ కొట్టిండు? కానీ పని మాత్రం మొదలుకాలేదు" అని చెప్పారు. "నాలా క్లీన్ చేయాలి లేదంటే రేవంత్ రెడ్డి ఇక్కడే ఉండాలి!" అని ఆమె చేసిన వ్యాఖ్య సభలో చప్పట్ల వెల్లువను రేపింది. ప్రాంతంలో రేషన్ షాప్, ప్రాథమిక పాఠశాల, బస్తీ దవాఖానా ఏర్పాటు తక్షణం చేపట్టాలని కవిత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ సమస్యల వల్ల ఇళ్లలో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు చేసిన ఫిర్యాదులను ఆమె గమనించారు. ఇళ్లకు అర్హుల జాబితా సిద్ధం చేసి పంపించనున్నట్లు హామీ ఇచ్చారు. సాయంత్రం తర్వాత భద్రత లేక స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఆమె ప్రస్తావించారు. చివరిగా కవిత, "నాయకులు ఇచ్చిన మాట తప్పితే ప్రశ్నించాలి. మీ సమస్యల కోసం నేను ఎప్పుడూ ముందుంటా" అని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు జాగృతి తరఫున పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి మహిళా ఉపాధ్యక్షురాలు మేక లలితా యాదవ్, నాయకులు మారన్న, ఎత్తరి గణేష్, వెంకట్ రెడ్డి, భవాని, విజయేందర్, గణేష్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## స్థానిక సంస్థల ఎన్నికల బరిలో రిటైర్డ్ హెచ్ఎం



హన్మయ్య, రిటైర్డ్ హెచ్ఎం

కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 7): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య బరిలో నిలిచారు. కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య సొంత గ్రామంపై మమకారంతో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలతో పాటు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు. అయితే ప్రస్తుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేయాలని గ్రామస్థుల కోరిక మేరకు బరిలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ప్రజలు తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధితో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి



**మేడిపల్లి మేజర్ న్యూస్ డిసెంబర్ 07:** రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థిని మృతి చెందిన సంగటన మేడిపల్లి పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం శివానగర్‌కి చెందిన దాసరి బాస్కర్ కుమార్తె హాసిని(18) ఘట్కేసర్ మండల పరిదిలోని ఓ ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రదమ సంవత్సరం చదువుతూ.. హాస్టల్ ఉంటుంది. కాగా శనివారం తన స్నేహితుడు అక్షయ్‌తో కలిసి ద్విచక్రవాహణంపై ఉప్పల్‌కు వెళ్లారు. తిరిగి రాత్రి రెండు గంటల సమయంలోఘట్కేసర్ వైపు వస్తుండగా నారాపల్లి జైన్ అపార్ట్మెంట్ సమీప ప్రాతంలోకి రాగానే బైక్ అదుపుతప్పికిందపడి పోయారు.ఈ ప్రమాదంలో వెనకాల కూర్చున్న హాసిని కింద పడడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది.స్వల్పగాయాలైన అక్షయ్ సికింద్రాబాద్‌లో ఓ ప్రయివేట్ అసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతురాలి కుటుంభ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ప్రజా వంచన పాలనపై

# బీజేపీ మహాధర్నా

: మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్

- ఇందిరాపార్కుకు చేరుకున్న మేడ్చల్ మున్సిపల్ బీజేపీ నాయకులు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వంచన పాలనను తీవ్రంగా నిరసిస్తూ, పెండింగ్‌లో ఉన్న ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన మహాధర్నాలో ఆదివారం రోజు మేడ్చల్ మున్సిపల్ బీజేపీ నాయకులు, మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కుకు చేరుకుని పాల్గొన్నారు.

ధర్నా సందర్భంగా ఆమె మాట్లాడుతూ,...ఎన్నికల సమయంలో ఉచిత హామీలతో ప్రజలను ప్రలోభపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీలను విస్మరించి బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన బీజేపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# దోమలను నివారించాలి...



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7)ః దోమల బెడదను తట్టుకోలేకపోతున్నామని మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ చెరువు వద్ద ది సిటిజెన్స్ కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలతో నిద్రలు లేని రాత్రులు గడపాల్సి వస్తుందిని, మున్సిపల్ అధికారులు స్పందించి దోమల బెడద నుండి కాపాడాలని, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల పోగను కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏం ఎలచన్లో ఏమో పో..

▶▶ గ్రామాల్లో ఏడ నలుగురు కూడినా ఎలక్షన్ల ముచ్చట్లే ▶▶ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్న వయసు పైబడినవారు



మంచాల గ్రామంలో ఎన్నికల గురించి ముచ్చటిస్తున్న వృద్దులు

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : ఎం ఎలచన్లో ఏమో పో.. యాడ జూసిన ఒక్కటే లొల్లి నడుస్తుందే మల్లన్న.. అవునే నర్సన్న మన కాలంలో గిసుంటి ఎలక్షన్ల లొల్లి ఉండకపోతుండే ఎవరో ఒకరు నిలబడుతుండ్రి వాళ్లకు అందరం జై కొడుతుంటిమి.. గంతే .. ఇప్పుడు చూస్తే చిత్ర విచిత్రంగా ఉంటున్నాయి. ఓట్లల్లా నిలబడేటోల్లా పేరు బయటపడ్డది అంటే చాలు. ఖర్చులే ఖర్చులు.. నామినేషన్లు , ప్రచారానికి ర్యాలీ తీస్తుండ్రు పొద్దుగాలన్న నాస్టలు, మధ్యాహ్నం , రాత్రి భోజనాలు పైసలు అంటే లెక్కనే లేదు. నీళ్ల లెక్క ఖర్చు పెడుతున్నరు. పోనీ గింత ఖర్చు పెట్టి గెలిచినంక ఊర్లకు ఏమన్నా చేస్తారా అంటే అదీ లేదు. ఎవరో నూటికి ఒక్కలు ఊరి కోసం ఏమన్నా చేస్తారేమో గానీ అందరూ జేబులు నింపుకొనట్లే కదా. ఎవరన్న ఎట్లన్నా ఉండని మల్లన్న మనమైతే ఊరుకోసం నిలబడేటోళ్లకే ఓట్లు వేయాలి. పొద్దు పోతుంది పద ఇంటికి పోదాం అంటూ ముగ్గురు తాతలు ఇంటితోవ పట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల వాతావరణం ఉండడంతో ఎక్కడ చూసినా వయసు పైబడిన వారంతా ఇలా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఎన్నికల గురించి మాట్లాడుకోవడం కనిపిస్తుంది.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

### ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు విధిగా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల సహాయ అధికారిని ఎంపిడిఓ కుసుమ మాధురి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటుచేసిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ గా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5000 ఓటర్ల లోపు ఉన్న గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రూ. 1,50,000 వరకు వార్డ్ మెంబెర్ అభ్యర్థి రూ. 30,000ల లోపు ఖర్చు చేయాలని సూచించారు. అభ్యర్థులు ఖర్చులకు సంబంధించిన వివరాలు ఈనెల 8,9,10 తేదీలలో మండల పరిషత్ కార్యాలయంలో ఏఈఓ, అసిస్టెంట్ ఎన్నికల అబ్జర్వర్ ఆంజనేయులు కు అందజేయాలని కోరారు. అభ్యర్థులు ప్రచార విధానం, సమయపాలన, వాహనల అనుమతి విధానం పై అవగాహన కల్పించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీస్ నిఘా వ్యవస్థ ల సూచనతో ప్రచార కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ప్రధాన రాజకీయ పార్టీ గుర్తులు లేకుండా జాగ్రత్త వహించాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తుల తో మాత్రమే ప్రచారం నిర్వహించుకోవాలని ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి వివరించారు.

## ఆదరించండి అభివృద్ధికి కృషి చేస్తా

### -సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) ః ముడిమ్యాల గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముడిమ్యాల గ్రామంలో ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజలు తనను ఆదరించి దీవిస్తే గ్రామాభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ముడిమ్యాల గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి లైట్లు, నీటి సమస్యలు తదితర మౌలిక సధుపాయాలు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికి అందేలా చూస్తానన్నారు. గ్రామస్తులు ఆదరించి తనను గెలిపించాలని వేడుకున్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి దీవించాలని కోరారు. ప్రచారంలో ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఫీడ్ 4 నీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెహిందీ పోటీలు




గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07 ) బండ్లగూడ సర్కిల్ సన్ సిటీ ఐబీఎం మాల్ లో ఆదివారం ఫీడ్ 4 నీడి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మహిళలకు మెహిందీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో మహిళలు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. మెహిందీ పోటీలో మొదటి బహుమతి గా గెలుపొందిన బుష్రా ఫాతిమా కు 5000 నగదును, రెండో బహుమతి 2000 నగదును అందుకున్న సయ్యద షాహిస్తా, మూడో బహుమతి 1000రూపాయల నగదును అందుకున్న యాస్మిన్ బేగం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలోని సృజనాత్మకమైన కలను వెలికితీయడానికి మెహిందీ పోటీలను నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫీడ్ 4నీడీ ఫౌండేషన్ డైరెక్టర్ మొహమ్మద్ దస్తగిరి, సనా కార్టూన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

▶▶ ఆదరించి అవకాశం ఇవ్వండి ▶▶ లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సంజీవ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : లింగంపల్లి సర్పంచ్‌గా తనకు ఒక్క సారి అవకాశం ఇచ్చి, ఈ నెల 17న జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లింగంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అమ్మనబోలు సంజీవ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. తనను సర్పంచ్‌గా గెలిపించినట్లయితే ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో ఏ‌మస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించే అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానన్నారు.

## నర్కూడ గ్రామంలో పనిచేసే అభ్యర్థి సర్పంచ్ గాగెలిపించుకుందాం

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్

### -నర్కూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నానవాల యాదవ్



శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్కూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నానవాల కుమార్ యాదవ్‌కు మద్దతుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలతో కలిసి నిరంతరం పనిచేసే ప్రజలు కోరుతున్న నానవాల కుమార్ యాదవ్ ని నర్కూడ సర్పంచ్ గా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాన వాల కుమార్ యాదవ్ ప్రజలతో మాట్లాడుతూ... నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి నర్కూడ గ్రామాభివృద్ధిలో ముందుండి పనిచేస్తానని మీ ఇంటి బిడ్డగా పనిచేస్తానని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో మండల స్థాయి పెద్ద నాయకులున్నా... అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని నాకు ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వండి నర్కూడ గ్రామాన్ని మండల స్థాయిలో మెరుగైన అభివృద్ధిని చేసి చూపిస్తాను ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు బల పరచిన మీ కుమార్ని యాదవ్ ని నర్కూడ గ్రామ ప్రజలు ఈనెల 11న జరగ బోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో నన్ను గెలిపించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

## చంద్రయ్య నగర్ కాలనీలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) బండ్లగూడ సర్కిల్ చంద్ర నగర్ కాలనీలో ఆదివారం అయ్యప్ప నామస్మరణ మారు మ్రోగింది. గణపతి గురు స్వామి ఆశీస్సులతో సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని శరణు ఘోష అయ్యప్ప స్వామి భజనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది.

# పెద్దేముల్‌లో పడగల్ల బుజ్జమ్మను భారీ మెజార్టీతో గెలిపిద్దాం...

## తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి



పెద్దేముల్ తండాలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌ఎస్. జితేందర్‌రెడ్డి



ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ కోహీర్ రవిశంకర్



పెద్దేముల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీన్ కుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)**: పెద్దేముల్‌లో పడగల్ల బుజ్జమ్మను భారీ మెజార్టీతో గెలపించాలని, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ఎస్.జితేందర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ పంచాయతి కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అదివారం పెద్దేముల్ మండల కేంద్రం, పెద్దేముల్ తండాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ సమక్ష్యంలో ప్రచారంలో నిర్వహించారు. 1వ వార్డు నుండి 12వ వార్డు వరకు కాంగ్రెస్‌పార్టీ బలపరచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని పలు వార్డులల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి పడగల్ల బుజ్జమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్ని విధాల పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ నాయకులు కోహీర్ రవి శంకర్, విద్యాసాగర్, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, శోభరాణి, ఎర్ర బాలప్ప, రాము నాయక్,రియాజ్, దాసరి నర్సిములు, చందు, సాయులు, మీనాజ్,ముజీప్, నహీంతో వార్డు సభ్యులు పడగల్ల జ్యోతి, పింజరి ఎగ్బాల్, పాటు తదితరులు పాల్గోన్నారు.

# సాయిని మహదేవమ్మ కత్తెర గుర్తుకు ఓటు వేద్దాం...

- భారీ మెజార్టీతో మహదేవమ్మను గెలిపిద్దాం...
- కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)**: పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. అదివారం మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిన మహదేవమ్మ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి మహదేవమ్మకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో పాటు మంబాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు సాయిని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రావన్‌కుమార్, ప్రకాశం, నారాయణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, నాగేందర్, దేవాలయ చైర్మన్ ముద్దిని రాములు, రాములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.



సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మ

## జైరాంతండాలో సాహిత్ర జైరాంను
# భారీ మెజార్టీతో గెలపిద్దాం

- తండాను అభివృద్ధి పరుచకుందాం




**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)**: మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందాయని ,పెద్దేముల్ మండల జైరాంతండా (తట్టెపల్లి) గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్ ను భారీ మెజార్టీతో గెలపిద్దామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. అదివారం పెద్దేముల్ మండల జైరాంతండా (తట్టెపల్లి) గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
## పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి
## పెద్దింటి గురువర ప్రసాద్ రావు



గురువర ప్రసాద్ రావు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)**: పీరంపల్లి గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తమను ఆశీర్వదించి గెలిపించాలని పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెద్దింటి గురువర ప్రసాద్ రావు కోరారు. ఆదివారం పీరంపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీరంపల్లి గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. యువకుడైన తనకు అవకాశం కల్పించానలి కోరారు. పీరంపల్లి గ్రామం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఇంతకు ముందు పాలించిన సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధిని గాలికి వదిలేశారని తెలిపారు. ఇప్పుడు తనకు గ్రామానికి సేవ చేసే అవకాశం వచ్చిందని తమకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు తమకు అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.



ఇంటింటికి ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గురువర ప్రసాద్ రావు, గ్రామస్తులు

# చౌదరిగూడ ప్రచారంలో ముందున్న మామిళ్ళ సబితా మల్లేష్ యాదవ్




శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : పంచాయతీ ఎన్నికల ప్రచారంలో శంషాబాద్ చౌదరిగూడ గ్రామంలో ఐదవ వార్డు అభ్యర్థి మామిళ్ళ సబితామల్లేష్ యాదవ్ ప్రచారం జోరందుకుంది. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో 5వ వార్డు సభ్యులు కనీసం ఒక సీసీ రోడ్లు కూడా వేయించలేని వాళు నేడు మరలా వార్డు సభ్యులుగా పోటీ చేయడం ప్రజలు గుర్తుంచుకుంటారని ఆమె అన్నారు. ఇలాంటి మాయగాళను పంచాయతీ పరిధిలోనికి రానివ్వకుండా నిరోధించాలంటే మీఅమూల్యమైన ఓటుని గ్యాస్ పొయ్యి పై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియచేశారు.

# చవాన్ ఆస్పత్రిలో కార్డియాలజీ యూనిట్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### "బాలాపూర్ ప్రజలకు అత్యాధునిక గుండె చికిత్సలు అందుబాటులోకి..."







బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): చవాన్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన నూతన కార్డియాలజీ విభాగాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ శివాజీ చౌక్ సమీపంలో చహన్ హాస్పిటల్లో కార్డుయాలజీ అండ్ క్యాత్ ల్యాబ్ ను మాజీ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నేటి జీవనశైలీ, మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా గుండె వ్యాధులు పెరుగుతున్నాయని, వ్యక్తం చేశారు. గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో ఇప్పటివరకు నగరంలోని ప్రత్యేక ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ఇప్పుడు బాలాపూర్ పరిసర ప్రజలకు తక్షణ సేవలు అందించే ఆధునిక కార్డియాక్ యూనిట్ అందుబాటులోకి రావడం ఎంతో శుభపరిణామమని అన్నారు. కార్డియాలజీ ల్యాబ్ ద్వారా ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయని, ఈ సేవలను ప్రజల ముందుకు తెచ్చినందుకు చవాన్ ఆస్పత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు చవాన్ ఫ్యామిలీ సేవలను అభినందిస్తూ, స్థానిక ప్రజలకు అత్యవసర కార్డియాక్ సేవలు సమీపంలోనే లభించడం గొప్ప ముందడుగని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ చహన్ దంపతులు, డాక్టర్ ఉదయ్ చహన్ దంపతులు, బంధుమిత్రులు, ఆస్పత్రి సిబ్బంది, ఎం ఎం సీ బీఆర్ఎస్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ చిగురింత శ్రీరామ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఘునంద చారి, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షులు తిమ్మిన గిరీష్, కొప్పుల రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బాలాపూర్ ప్రజలకు త్వరిత, నాణ్యమైన గుండె చికిత్సలను అందించే కేంద్రంగా చవాన్ ఆస్పత్రి కొత్త కార్డియాలజీ యూనిట్ నిలుస్తుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి : ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) ః రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో దేవునిఎర్రవల్లి వార్డు నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీజేపీ పార్టీలో సామ విఠల్‌రెడ్డి, కరికె సత్యనారాయణ, చాకలి శంకరయ్య, హరిజన రామయ్య, సామ రాకేశ్‌రెడ్డి, హరిజన యాదయ్య, సామ దయాకర్‌రెడ్డి, సామ మహిపాల్‌రెడ్డి, ఎర్రవల్లి భూపాల్‌రెడ్డి, సామ మల్లారెడ్డి, చీర మహేందర్, సామ కరుణాకర్‌రెడ్డి, జూలూరి నరేందర్‌గౌడ్, మాణిక్యం, కరికె విజయ్ చేరారు. వారికి ఎంపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ఎంపీ నిధులు రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి, నాయకులు శర్వలింగం, జయశంకర్‌గౌడ్, చీర శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, పత్తి సత్యనారాయణ, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, పాగా వెంకటేశ్, అభిషేక్‌రెడ్డి, మాణయ్య, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రెబల్స్ నామినేషన్స్ ఉపసంహరించుకోవాలి...

### క్రమశిక్షణ మీరోద్దు, మాజీ జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను సస్పెండ్ చేసిన బిఆర్ఎస్...



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7): క్రమశిక్షణ రాహిత్యం కారణంగా బిఆర్ఎస్ మాజీ జెడ్పిటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను బి ఆర్ ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఆదివారం రోజు మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు క్రమశిక్షణ రాహిత్యం కింద చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. 10 ఏళ్ళు పార్టీలో ఉండి, పార్టీ బలంతో పదవులు అనుభవించి,ఇప్పుడు పార్టీ కి వ్యతిరేకంగా పని చేస్తున్నారని, పార్టీ ఆదేశాల మీరి, ఇతర పార్టీ అభ్యర్థులకు సపోర్ట్ చేస్తూ పార్టీ క్యాడర్ ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మండల స్థాయి లో పార్టీ పదవులు అనుభవించిన వారే మాల్ గ్రామ పంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కి ప్రచారం చేయకుండా, కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేయడం కార్యకర్తల్లో గందరగోళం నెలకొల్పిందని, క్షమించని తప్పుగా భావించి వారిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతిల్లో బి ఆర్ ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులు కాకుండా, పార్టీలోనే ఉండి పార్టీ టికెట్ ఇయ్యలేదని రెబల్స్ గా నామినేషన్ వేసిన అందరూ నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. పార్టీకి కట్టుబడి ఉండాలని, పార్టీ నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ క్యాడర్ దెబ్బతీయొద్దని, పార్టీ సపోర్ట్ చేసిన వ్యక్తులను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

-శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి

-శేరిగూడ గ్రామ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8) శంకర్పల్లి మండలంలోని శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. ప్రతి ఇంటికి వెళ్లి తమ కత్తెర గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. శేరిగూడ గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా శేరిగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో శేరిగూడ గ్రామ సర్పంచ్ గా, తమ కత్తెర గుర్తుపై ఓటు వేసి తమకు శేరిగూడ గ్రామానికి అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థులను అభ్యర్థిస్తున్నారు. యువకులు తమ వెంట ఉండి తమకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తాము కష్టపడతామని అన్నారు.

# మదనపల్లి పాతతాండ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి వాక్డావత్ నీలం మోహన్ నాయక్

శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి పాతతండా మెరుగైన అభివృద్ధిని సాధించడానికి ప్రత్యేక కృషి చూపిస్తానని పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాక్డావత్ నీలం మోహన్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గ్రామ ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం అన్ని విధాల చర్యలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం తనదైన శైలిలో చర్యలు తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని ఆమె ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో వైస్ ఎంపీపీగా గ్రామాభివృద్ధి చూసి నన్ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటారని గ్రామ ప్రజలను కోరారు. నిరంతరం ప్రజలతో మమేకమై నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్న నాయకులను మదనపల్లి పాతతండా ప్రజలు అక్కున చేర్చుకుంటారని ఆమె అన్నారు. ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో పాతతాండ గ్రామ ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# అడ్కిచెర్లలో మమత శ్రీనివాస్ గౌడ్‌ను గెలపిద్దాం...

## ● మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి...


బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్


మాజీ ఎంపీటీసీ బక్కమ్మ


మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)ః** పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావెలి మమత శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని అడ్కిచెర్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు.

సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.

గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# ఓంమ్లానాయక్ తండాను అభివృద్ధి పరుచుకుందాం

# ఇమ్లాబాయిని గెలపించుకుందాం.

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)ః** పెద్దేముల్ మండల ఓంలానాయక్ తండా గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయిని భారీ మెజార్టీతో గెలపించుకోని ఓంలానాయక్ తండాను అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. అదివారం పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయితో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు.


పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు.


బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయి

సర్పంచ్ అభ్యర్థి ఇ మ్లా బాయితో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గెమ్యానాయక్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# గాజీపూర్‌లో సుశీల వీరప్పను భారీ మెజార్టీతో గెలపిద్దాం...

## మాజీ సర్పంచ్ వీరప్ప

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)ః** పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప గుర్తు ఉంగరం. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపిద్దామని గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప అన్నారు. అదివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీలతో పాటు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నియకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు.అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని ఓటర్లను కోరారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి , సాయులు గౌడ్‌తో పాటు పలువురు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి తలారీ సుశీలతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.


పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


సర్పంచ్ అభ్యర్థి సుశీల వీరప్ప


మాజీ సర్పంచ్ వీరప్ప

# ఊరేంటితండాలో సువర్ణ ధన్‌సింగ్‌ను గెలిపిద్దాం...

## ● తండాను అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం

## ● మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధన్‌సింగ్


మండల ఊరేంటితండాల్లో సర్పంచ్ భర్త ధన్‌సింగ్ ప్రచారం చేస్తున ద్రుశ్యం


ధన్‌సింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)ః** పెద్దేముల్ మండల ఊరేంటితండా గ్రామంలో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించుకోవాలని మాజీ ఎంపీ టీసీ సభ్యుడు ధన్‌సింగ్ అన్నారు. అదివారం పెద్దేముల్ మండల ఊరేంటితండా గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఇంటింట ప్రచారం నిర్వహించి సువర్ణ ధన్‌సింగ్‌ను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. సువర్ణ ధన్‌సింగ్‌ను గెలపించి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. తండాలు అభివృద్ధి చెందాలంటే తప్పకుండా ఓటు వేయాలని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. కరుణాటక సరిహద్దులో ఉన్న తండాను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# తట్టెపల్లిలో నారాయణగౌడ్‌ను

# భారీ మెజార్టీతో గెలపిద్దాం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి


తట్టెపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 07)ః** పెద్దేముల్ మండల తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నారాయణగౌడ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లితో పాటు పలు గామంలో పాల్గోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. తట్టెపల్లి సర్పంచ్ నారాయణగౌడ్ భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి నారాయణగౌడ్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాల రూపు రేఖలు మార్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గోన్నారు.








# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

- మోకిలా తాండ సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్
- తాండ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

**శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8):** శంకర్పల్లి మండలంలోని మోకిలా తండాలో సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్ ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. తాండలోని ప్రతి ఇంటికి వెళ్లి తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు తాండాను అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. నగరానికి అతి తక్కువ దూరంలో గల మోకిలా తాండ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా తండను అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు.

ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో మొకిల తండా సర్పంచ్ గా, తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమకు తాండాకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థులను అభ్యర్థిస్తున్నారు. యువకులు తమ వెంట ఉండి తమకు సర్పంచ్గా అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తాము కష్టపడతామని అన్నారు.





# అభ్యర్థులూ.. ఖర్చు మించొద్దు

- నింబంధనలు పాటించకుంటే మూడేళ్లు పోటీకి నిషేధం




**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) :** పంచాయతీ ఎన్నికల బరిలో ఉంటున్న అభ్యర్థులు మితిమీరి ఖర్చుపెడితే ఇబ్బందులు పాలవుతారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకే సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారానికి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ, నిబంధనలకు అనుగుణంగా ప్రచారానికి ఖర్చు చేస్తున్నారా? అన్న విషయంపై వ్యయ పరిశీలకుల టీమ్‌లు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిశీలిస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే అభ్యర్థులు నిబంధనల మేరకే ప్రచారంలో ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ప్రచారం వాహనాలకు తప్పనిసరిగా అనుమతి ఉండాలి.

**★ సర్పంచ్‌కు రూ. 2.50 లక్షలు..**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ఖర్చు వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. 5 వేలకు పైగా జనాభా ఉన్న గ్రామంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు సర్పంచ్‌కు రూ. 2.50 లక్షలు , వార్డు మెంబర్‌కు రూ. 50 వేలు ఖర్చు పెట్టాలి. 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌కు రూ. 1.50 లక్షలు , వార్డు మెంబర్‌కు రూ. 30 వేలు ఖర్చు పెట్టాలని ఎన్నికల నిబంధనలు సూచిస్తున్నాయి.

**★ 45 రోజుల్లోగా...**

పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా పోటీ చేసే అభ్యర్థులు తప్పకుండా తమ ఖర్చుల వివరాలను అధికారులకు అందించాలి. నిబంధనల మేరకే ఎన్నికల ఖర్చు ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చులుంటే సదరు అభ్యర్థులను మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా పై నిబంధనలు పాటించాలి.

# వీధి కుక్క దాడిలో 26 మందికి గాయాలు





**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)** పట్టణ కేంద్రంలో ఆదివారం వీధి కుక్క దాడి చేసి 26 మంది ని గాయపరిచినట్లు బాధితులు తెలిపారు. స్థానిక వెంకటేశ్వర ఆలయం నుండి జాతీయ రహదారిపై ఉన్న సాయిబాబా ఆలయం వరకు రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు, చిన్నారులు, పాదాచారుల పై దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచినట్లు వారు వివరించారు. వీధి కుక్క స్వైర విహారం దాడిలో ఆమనగల్లు పట్టణం తో పాటు కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన వారు ఉన్నారు. గాయపడిన బాధితులు చికిత్స కోసం పట్టణంలోని ప్రభుత్వఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందారు. ఒకే ఒక్క శునకం పలువురిపై దాడి చేసి గాయ పరచడం తో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల బెడద ను పట్టణంలో నివారించాలని వారు కోరుతున్నారు.

# బీజేపి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

- గ్రామాలను అభివృద్ధికి పాటు పడండి
- ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):** స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతున్న సందర్భంగా వికారాబాద్ జిల్లాలో బీజేపి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని బీజేపి పార్టీ నాయకుడి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపి పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాలు అస్తవ్యస్థంగా తయ్యారైనాయని తెలిపారు. అంతో ఇంతో గ్రామాలల పనులు జరుగుతున్నాయంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే నని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించడం లేదని పేర్కొన్నారు. గతంలో సర్పంచ్‌లు గ్రామాలలో తమ సొంత నిధులు ఖర్చు చేసి అప్పుల పాలైనారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో చాలా మంది అభ్యర్థుల సర్పంచ్‌కి పోటీ చేసేందుకు వెనుకడగు వేశారని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం సర్పంచ్‌ల ఖాతాలలో నేరుగా నిధులు సమకూర్చే విధానం తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం వారిక ఖాతాలలో ఉన్న డబ్బులను కూడా స్వాహా చేశారని అన్నారు. ఇప్పటి కూడా రైతులను ఆదుకునేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. ఏడాదికి ఒక్కొక్క రైతుకు 90 వేల మేరకు వివిధ రకాలుగా సహాయం అందిస్తుందన్నారు. అలాగే జిల్లాలో కోతుల బెడద చాలా ఎక్కువగా అయ్యిందని అందుకుగాను తను పార్లమెంట్లో కూడా కోతుల సమసయలను పరిష్కరించాలని విన్నవించడం జరిగిందన్నారు. అందుకు గాను కోతులను పట్టేందుకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాహనం ఏ గ్రామంలో కోతులు ఉంటే ఆ గ్రామానికి వెళ్లి కోతులను పట్టుకొని వాటికి చికిత్స చేసి అడవి ప్రాంతంలో వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు శివరాజ్, బీజేపి నాయకులు వడ్ల నందు, పాండు గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ముప్పు : విగ్నేశ్వర్ రెడ్డి

- ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అవగాహన సదస్సు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్,7):** ఓటు చోరీ చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు అన్ని గ్రామాలలో సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా బీసీ సెల్ నేత మునికొండ శేఖర్ ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ఓటు చోరీ విధానాలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయని, ఈ చర్యలకు యువత ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు, విద్యార్థులకు ఓటు చోరీ వల్ల కలిగే దుష్పరిణామాలు, ప్రజాస్వామ్యంపై పడే భారం గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపడుతున్నట్టు తెలిపారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని మంగంపేట్ గ్రామానికి చెందిన నల్లోళ్ల గణేష్ (20) కుల్కచర్ల నుండి తన సొంత గ్రామం మంగంపేట్ వెళ్తున్న క్రమంలో శనివారం సాయంత్రం మండల పరిధిలోని ఘనపూర్ సమీపంలో బైకు అదుపుతప్పి చెట్టు పొదల్లో ఉన్న రాయిని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలోనే ఉన్న సౌర్ల శ్రీకాంత్, రమేష్ గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇవ్వండి...

● రెగోండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం
● మాజీ సర్పంచ్ హైదర్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)ః
పెద్దేముల్ మండల రెగోండి గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇవ్వాలని రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. అదివారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో మాజీ సర్పంచ్ హైదర్ అధ్వర్యంలో పర్యటించారు. సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని గుర్తు చేశారు. సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివతో పాటు 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్, మాజీ సర్పంచ్ హైదర్‌తో పాటు పలువురు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. భారీ మెజార్టీతో గెలపించాలని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ ఓటర్లను కోరాడు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సాకమోల్ల శివతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల రెగోండి సర్పంచ్ సాకమోల్ల శివ బ్యానర్



7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్ బ్యానర్


రెగోండి మాజీ సర్పంచ్ హైదర్

# ఓమ్లానాయక్‌తండా సుమిత్రను భారీ మెజార్టీతో గెలపిద్దాం

● ఎమ్మెల్యే సహకారంతో తండాను అభివృద్ధి పరుచకుందాం ● సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర


పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాల్లో ఓటర్లతో సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర


కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర


జాదవ్ నరేష్‌కుమార్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)ః
పెద్దేముల్ మండల ఓంమ్లనాయక్‌తండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుమిత్రకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని ఓంమ్లా నాయక్‌తండా నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు కంకణం కట్టుకున్నారు. ఏది ఏ మైన సుమిత్రను గెలపించడం ఖాయమ న్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదని, కనీసం మౌళిక వసతులు కూడ సమకూర్చక పోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్‌ను గెలపిస్తే తండాల్లో ప్రతి పని చేసుకోవచ్చున్నారు. అదివారం ఓంమ్లనాయక్‌తండాలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమ న్నారు. ఓంమ్లనాయక్‌తండా సుమిత్రను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీని గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చేసుకో వచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి సుమిత్రతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకా రంతో తండాల రూపు రేఖలు మార్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను సర్పంచ్‌లు చేయడమే లక్ష్యం...

● పెద్దేముల్ మండలంలో పర్యటించిన
● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)ః
కార్యకర్తలను సర్పంచ్‌లు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండల మారేపల్లి, గోపాల్‌పూర్, నాగులపల్లి, బండమీదిపల్లి, తట్టెపల్లి, జైరాంతండా, ఓంలానాయక్‌తండా, పాషాపూర్, ఆడ్కిచెర్ల, ఊరెంటితండా, రచ్చకట్టతండా, బాయిమీదితండాతో పాటు పలు గ్రామాలల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పర్యటించి కాంగ్రెస్ పార్టీ నుండి బలపరచిని సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు సపోటుగ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో సర్పంచ్ ఎన్నికలల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్రిల్ నుండి రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి నాయకులు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేయడంతో పాటు చీరలు అందచేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి బాగులేకున్న ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యాంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పేరు గాంచిన కోటపల్లి ప్రాజెక్టు మరమ్మత్తుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి కోట్ల రుపాయల నిధులు మంజురు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, జిల్లా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, మైనార్టీ నాయకుడు రియాజ్, కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజక వర్గ ఏ- బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, తాండూరు నాయకులు అప్పు, సర్ధార్ ఖాన్, మారేపల్లి మాజీ ఉప్ప సర్పంచ్ బసిరెడ్డి, జైపాల్‌రెడ్డి, మల్లప్ప, వెంకటరెడ్డి, హరిసుదన్‌రెడ్డి, జమాల్, నారాయణగౌడ్, నర్సిములు, సుమిత్ర బాయి, సునిత, విజయ్, శివరాంనాయక్, వీరారెడ్డి, బాల్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గోన్నారు.


పెద్దేముల్ మండల మారేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


ఓంలానాయక్‌తండాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# కృష్ణ గోపాల సేవా సమితి వారిచే

## అనాధాశ్రమంలో అల్పాహారం వితరణ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః
కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం అనాధాశ్రమంలోని విధ్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, వైస్ ప్రసిడెంట్ నరోత్తమ్‌కుమార్‌లు మాట్లాడుతూ సమాజ హితం కోరుతు కృష్ణ గోపాల సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యం ఏదో ఒక చోట అల్పాహారం, అన్నదానం కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.
సామాజిక సేవా కార్యక్రమాలతో మానసిక సంతృప్తి ఎంతో ఉంటుందని, ఆ ధిశగా సామాజిక సేవకులు, వ్యాపారులు ముందుకు రావాలని వారు కోరారు. పుట్టిన రోజు వేడుకలు, పెళ్లి రోజు వేడుకల పేరుతో హంగు ఆర్భాటం చేయకుండా అనాధలు, వృద్దులు, పేదలకు తమ వంతు సేవలు అందించాలని వారు కోరారు. కృష్ణ గోపాల సేవా సమితి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిత్యం జరిపిస్తున్నామని ఈ సందర్భంగా కపిల్‌కుమార్, నరోత్తమ్‌కుమార్‌లు తెలిపారు. కార్యక్రమంలో సునిల్, లోకేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా మరోసారి అవకాశం ఇవ్వండి :-అభివృద్ధి చేసి చూపిస్తా : సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) : గొల్లపల్లి గ్రామసర్పంచ్‌గా తనకు మరోసారి అవకాశం ఇస్తే గొలపల్లి, ధర్మసాగర్ గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.రెండు గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం.... గ్రామాభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గ్రామప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు, గ్రామసమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. యువత, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు తను అండగా ఉండి ఎల్లావేళలా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి దీవించాలని కోరారు.



# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### - టంగటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బద్దం హరిత కృష్ణారెడ్డి -టంగటూరు గ్రామ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి




శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8) శంకర్పల్లి మండలంలోని టంగుటూరు సర్పంచ్ అభ్యర్థి బద్దం హరిత కృష్ణారెడ్డి ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. టంగుటూరు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు టంగుటూరు గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో గల టంగుటూరు గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్కరి ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా టంగుటూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో టంగుటూరు గ్రామ సర్పంచ్ గా, తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమకు టంగుటూరు గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలనీ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## వినాయక నగర్‌లో డ్రైనేజీ - రోడ్ సమస్యలపై బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటన

### "ప్రజలకు హామీ.. త్వరిత పరిష్కారం కోసం అధికారులతో వెంటనే చర్చలు"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6వ డివిజన్, వినాయక నగర్ కాలనీ (గుర్రంగూడ)లో కొనసాగుతున్న డ్రైనేజీ, రోడ్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు.కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా విన్న అనంతరం..నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి త్వరిత చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. వర్షాకాలంలో డ్రైనేజీ నీరు తిరిగి రోడ్లపైకి రావడం, దారి దోషం కారణంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడం



అత్యవసరమని, దీనిపై కాంగ్రెస్ పార్టీ తరపున నిరంతర ఫాలో అప్ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, శ్యామ్, శివ గౌడ్, ప్రసాద్, ప్రవీణ్, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర్ చారికి ప్రజా సంఘాల ఘన నివాళి

### "బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సంఘాల ఏకగ్రీవ డిమాండ్"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):మీర్ పేట్ పరిధిలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ నాయకుడు సాయి ఈశ్వర్ చారికి ఘన నివాళు లర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంలో పలువురు నాయకులు గుర్తు చేశారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు దాసరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలన్నీ ఒకే వేదికపై ఐక్యంగా నిలబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఇటీవల స్థానిక ఎన్నికలకు 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోవడంతో మండలిన మనోవేదనతో ఆత్మాహుతి ప్రయత్నం చేసి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సాయి ఈశ్వర్ చారి మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నివాళి సభ అనంతరం మీర్ పేట్ మహనీయుల వద్ద నుంచి మెయిన్ రహదారి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సాయి ఈశ్వర్ చారికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకుల్లో బహుజన ఐక్యవేదిక కార్యదర్శి రాజలింగం, విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకోని యాదగిరి చారి,గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు, సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి శేఖర్ రెడ్డి, సిఐటియు నాయకులు లక్ష్మారెడ్డి, బీసీ సంఘాల నాయకులు వెంకటయ్య, మల్లికార్జున్, ఎస్సీ%-%ఎస్టీ సంఘాల ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల సమైక్యతతో సాగిన ఈ నివాళి కార్యక్రమం బీసీల హక్కుల కోసం పోరాటాన్ని మరో దశకు తీసుకెళ్లిందని స్థానికులు పేర్కొన్నారు.

## అందుబాటు ధరల్లో నాణ్యమైన గుండె చికిత్స సేవలు : అందెల శ్రీరాములు

### "చవాన్ హాస్పిటల్స్‌లో కార్డియాలజీ సెంటర్ ప్రారంభం"





బాలాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయిరాం నగర్లోని చవాన్ హాస్పిటల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్డియాలజీ సెంటర్‌ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీరాములు ని హాస్పిటల్ యాజమాన్యులు డా. ఉదయ్ చవాన్, డా. వినయ్ చవాన్ ఘనంగా స్వాగతించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చవాన్ హాస్పిటల్స్ యాజమాన్యం సమాజంలో ఆరోగ్య సేవలకు ప్రాధాన్యమిస్తూ, అత్యాధునిక కార్డియాలజీ సెంటర్‌ను అందుబాటు ధరల్లో ప్రజలకు అందించడం ప్రశంసనీయమని అన్నారు. ప్రాంతీయ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను సమీపంలోనే అందించి, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి చారి, ముకేశ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కరుణానిధి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీజేపీ ఉపాధ్యక్షులు బిట్టు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలకు అత్యవసర గుండె చికిత్సలు అందించే కీలక కేంద్రంగా ఈ సరికొత్త కార్డియాలజీ సెంటర్ నిలవనుంది.

## అటవీ జాతి మొక్కలను సంరక్షించాలి

### ఇబ్రహీంపట్నం ఫారెస్టు రేంజ్ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : నర్సరీల్లో పెంచే అటవీ జాతి మొక్కలను సంరక్షించాలని ఇబ్రహీంపట్నం ఫారెస్టు రేంజ్ అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని మంచాల, జాపాల, ఎల్లమ్మ తండా, నోముల గ్రామాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలలో పెంచే మొక్కలకు సకాలంలో నీరు పట్టాలని, వర్షాకాలం లోపు మొక్కలు నాటే విధంగా సిద్ధం చేయాలని చేయాలని సూచించారు. అడవుల సంరక్షణకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. అడవులలో చెట్లను నరకడం నేరమని, ఎక్కడైనా చెట్లను నరికితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి కస్నా నాయక్, సెక్షన్ ఆఫీసర్లు నర్సింహ, చంద్రశేఖర్, టీఏలు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌహాన్ హాస్పిటల్‌లో కార్డియాలజీ ల్యాబ్ ప్రారంభం

### "ప్రజలకు చేరువలోనే నాణ్యమైన గుండె చికిత్స : పారిజాత నర్సింహారెడ్డి"







బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చౌహాన్ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కార్డియాలజీ ల్యాబ్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజలకు దగ్గరగానే ఆధునిక గుండె సేవలు అందుబాటులోకి రావడం ఎంతో శుభపరిణామమని అన్నారు. సరైన చికిత్స అందక ప్రాణాలు కోల్పోయే ఘటనలు ఎన్నో ఉన్నాయని, ఇలాంటి ఆధునిక ల్యాబ్ స్థానికులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. సేవలను అందుబాటులో ఉంచుతున్న హాస్పిటల్ యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అల్మాస్ గూడ లో స్టూడియో స్మైల్ ఫోటోగ్రఫీ షాపు ను ప్రారంభించి, అనంతరం బాలాపూర్ వై బి ఆర్ గార్డెన్లో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి నేతృతంలో జరిగిన ముత్యాల వినోద్ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఎర్ర జైహింద్, దిండు శ్రీనివాస్ గౌడ్, ముకుంద రెడ్డి, కోలన్ కృష్ణారెడ్డి, అనురాధ, కార్యకర్తలు, కాలనీవాసులు, అయ్యప్ప భక్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాకు తరలిన కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ నాయకులు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బిజెపి రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తో పాటు బీజేపీ నాయకులు పలువురు ఇందిరా పార్క్ లో నిర్వహించిన ధర్నాకు తరలి వెళ్లారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లన్నీ ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అమలు కాలేదని, ఇకనైనా అమ లు చేయాలని డిమాండ్ చేస్తూ ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీని వాస్ ముదిరాజ్, సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిందని, కానీ, రెండు ఏళ్ల ప్రభుత్వ హయంలో హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఆనాడు ఇచ్చిన హామీలు ఏ విధంగా నెరవేర్చాలో తమకు తెలుసునన్ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈరోజు ఎక్కడికి పోయినా రూపాయి అప్పుపుట్ట డం కష్టంగా మారిందని చేతులు ఎత్తివేశారని విమర్శించారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి



- గోపులారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుంటి భీమేష్
- గోపులారం గ్రామ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి
- గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటికి ఉచితంగా ఆరోగ్య భీమా
- కుంటి భీమేష్‌కు గ్రామ ప్రజల భారీ మద్దతు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8) శంకర్పల్లి మండలంలోని గోపులారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుంటి భీమేష్ ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. గోపులారం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు గోపులారం గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. నగరానికి అతి తక్కువ దూరంలో గల గోపులారం గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా తాను సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమాను కల్పిస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా గోపులారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు. కుంటి భీమేష్ కు గోపులారం గ్రామ ప్రజలకు కూడా ఎన్నికల ప్రచారంలో భారీగా మద్దతు తెలుపుతున్నారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో గోపులారం గ్రామ సర్పంచ్ గా, తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమకు గోపులారం గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థులను అభ్యర్థిస్తున్నారు. యువకులు తమ వెంట ఉండి తమకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తాము కష్టపడతామని అన్నారు.

## మానసిక పరిస్థితి బాగాలేక ఓ వ్యక్తి ఆత్మహత్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) : మానసిక పరిస్థితి బాగాలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామానికి చెందిన రవిబాబు(42) వ్యవసాయ కూలీ పని చేస్తున్నాడు. భార్య చేవెళ్లలోని కో ఆపరేటివ్ బ్యాంక్‌లో అటెండర్‌గా పనిచేస్తుంది. రోజు మాదిరిగానే భార్య డ్యూటి నిమిత్తం చేవెళ్లకు వెళింది. ఆ సమయంలో భర్త ఇంట్లోనే ఉన్నాడు. సాయంత్రం 4:30గంటలకు ఇంటికి వచ్చిన భార్య బెడ్‌రూం డోరు ఓపెన్ కాకపోవడంతో భర్త లోపలే ఉన్నాడని అనుమానంతో ఎంత పిలిచిన పలకలేదు. మరిది చెన్నిగళ్ల రాజుకు తెల్పగా తలుపులు పగలగొట్టి చూడగా రవిబాబు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భర్తకు మానసీక పరిస్థితి బాగాలేక పిచ్చిగా ప్రవర్తించేవాడని పలుమార్లు ఆసుపత్రికి చూపించిన ఆరోగ్యం బాగా కాలేదని భార్య తెలిపింది. భర్త మానసీకస్థితి బాలేనందునే ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నాటి ఎంపీ నేటి సీఎం కావడం మన అదృష్టం - సీసీ రోడ్డు ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్‌బీనగర్ నియోజకవర్గం, లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్ కాలనీలో 34 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్ ను ఆదివారం కాలనీ వాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ఎంపీ రేవంత్ రెడ్డి హామీ మేరకు చేసిన అభివృద్ధి పనులు ఇప్పుడు మరింత వేగంగా సాగుతున్నాయని తెలిపారు. నాటి మన ఎంపీ నేడు సీఎం కావడం వల్ల లింగోజిగూడ డివిజన్ అభివృద్ధికి కోట్ల రూపాయలు రావడం జరుగుతోంది అని అన్నారు. డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు హామీ ఇచ్చారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నులతోనే ఈ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి ని లింగోజిగూడ డివిజన్‌కు తీసుకొస్తామని ప్రకటించారు. అలాగే ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలోనే బండ్ డెవలప్మెంట్ ట్రంక్ లైన్ పనులు,
సరూర్ నగర్ లేక్ బ్యూటిఫికేషన్, నూతన వంతెన వంటి ప్రధాన పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తా లోని టీఎన్‌ఆర్ నార్త్ సిటీ మాల్ పక్కన గల మైదానంలో తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 పడులతో మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ నియామకం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణా రాష్ట్ర స్థాయి మహిళా సంఘాల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభ, లోక్ సభలో కూడా ఆమోదం పొందిందని అన్నారు. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బి.సి.లంటే చిన్న చూపా.. బి.సి సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మానం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా పని ధ్వజమెత్తారు. జనాభాలో సగం ఉన్న బి.సి.మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా , ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లుపెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్టలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు. మహిళలను చైతన్యం చేయాలి. అధికారంలో వాటా



ఇవ్వాలని కృష్ణయ్య కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం విదించినపుడే మహిళా ప్రగతి జరుగుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గుతాయి. బీహార్ లో మద్యపాన నిషేధం విధించిన తర్వాత అత్యాచారాలు, హత్యలు తగ్గిపోతాయని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం కూడా తోడవుతు%శీ%దన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా బి.సి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా గంగాపురం పద్మ ను నియమిస్తూ, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నియామక పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి సంఘం అధ్యక్షులు గవ్వల భరత్, జాతీయ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధ గౌడ్, దివ్య, దీపా, పద్మ, వసంతమ్మ, జ్యోతి, అపర్ణ, రాజకుమారి, లక్ష్మి సౌజన్య, ప్రియాంక స్వప్న, లక్ష్మి యాదవ్, పుష్ప లతా, రాజేశ్వరి, మాధవి తదితరులు మహిళలు పాల్గొని ప్రసంగించారు.

## సామూహిక భజనలతో సమైక్యతాభావం : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 41 రోజుల పాటు కఠోర నియమాలు పాటిస్తూ, సామూహిక పూజలు, భజనలతో సమైక్యతాభావం వెల్లి విరుస్తోందని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో బాపూజీ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వమని, మనలోని దుర్గుణాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్షా అని అన్నారు. అయ్యప్ప మాల ఆధ్యాత్మికతను పెంచుతున్నదని, సామూహిక పూజలతో సమైక్యతాభవంతో భక్తిభావం వెల్లివి రుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, లక్ష్మినారాయణ, భారతమ్మ, రమేష్, దుర్గ, యాదగిరి, రాజు, మల్లేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోని అన్ని రకాల వివక్షలపై అడ్వకేట్స్ పోరాడాలి : విశ్రాంత జిల్లా జడ్జి నిమ్మ నారాయణ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సమాజంలోని అన్ని రకాల వివక్షలపై అడ్వకేట్స్ పోరాడాలని విశ్రాంత జిల్లా జడ్జి నిమ్మ నారాయణ సూచించారు. ఈ మేరకు శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కరైట్ లాయర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సామ్రాట్ నరేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి నిమ్మ నారాయణ విశిష్ట అతిథిగా రిటైర్డ్ జడ్జి గౌతమ్ ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్ష.. అయ్యప్ప నియమాల దీక్ష : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : అయ్యప్ప నియమాల దీక్ష ఆరోగ్య రక్ష అని, మనసు శరీరాన్ని పవిత్రం చేసుకొని ఆధ్యాత్మిక చింతనతో 18 మెట్లు అదిరోహించడం ద్వారా అవిద్య, అజ్ఞానం తొలగిపోయి స్వామి అనుగ్రహం లభిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.